మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 178 | శుక్రవారం | 26 - 12 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## గ్రామసభలలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



3లో..

## సంతాలి భాషలో భారత రాజ్యాంగం విడుదల



- రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం
- ఓల్ చికీ లిపిలో రాజ్యాంగ ప్రతుల ఆవిష్కరణ
- సంతాలి ప్రజలకు గర్వకారణమన్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 మన గళం, :రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2 లో..

## క్రిస్మస్ ఉదయ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ



- ప్రేమ, శాంతి, కరుణ సందేశం ప్రతిబింబించిందని వ్యాఖ్య
- సమాజంలో సౌహార్దం, సద్భావన పెరగాలని ఆకాంక్ష
- క్రిస్మస్ ఆత్మస్ఫూర్తి అందరికీ ప్రేరణ కావాలని పిలుపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 మన గళం, :క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని రిడెంప్షన్ కేథడ్రల్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ ఉదయ ప్రార్థనల్లో పాల్గొన్నారు. 2 లో..

## నేవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సేవలు ప్రారంభం



- డిసెంబర్ 25 నుంచి అధికారికంగా ఫ్లైట్ ఆపరేషన్లు
- దేశ విమానయాన మౌలిక సదుపాయాలకు కీలక మైలురాయి
- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన సీఐఎస్ఎఫ్‌నేవీ

ముంబై, డిసెంబర్ 25 మన గళం,:నేవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిసెంబర్ 25, 2025 నుంచి అధికారికంగా విమాన సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో భారతదేశ విమానయాన మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావడంతో పాటు, ప్రాంతీయ కనెక్టివిటీకి గణనీయమైన ఊతం లభించిందని 2 లో..







## సాధించారు!

**- నంద్యాలకు పగటిపూటా రైళ్లు - జిల్లా రైలు ప్రయాణికులకు శుభవార్త చెప్పిన ఎంపీ - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అభినందనల వెల్లువ**

మనగళం, నంద్యాల : నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తన ప్రత్యేకతను చాటుకున్నారు. విజయవాడలో 04-10-2024న పార్లమెంట్ సభ్యులు, దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారుల సమావేశంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల రైల్వే ప్రయాణికుల సమస్యలు విన్నవించిన విషయం తెలిసిందే. నంద్యాల మీదుగా రాత్రి వేళల్లో మాత్రమే ట్రైన్ లు ఉన్నాయని, దీంతో నంద్యాల జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రైల్వే ఉన్నతాధికారులకు విన్నవించారు ఎంపీ బైరెడ్డి శబరి. నంద్యాల మీదుగా పగటి వేళల్లో రైళ్లు నడిచేలా చర్యలు తీసుకోవాలన్న ఎంపీ బైరెడ్డి శబరి విన్నపానికి కేంద్ర రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లా రైలు ప్రయాణికులకు కేంద్ర రైల్వే శాఖ మరో శుభ వార్త అందించిందని ఎంపీ సంతోషం వ్యక్తం చేశారు. నంద్యాలకు పగటి పూట రైలు నడిచేలా చర్యలు తీసుకున్నట్లు దక్షిణ మధ్య రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. దీంతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి నంద్యాల జిల్లా ప్రజల నుంచి అభినందనల వెల్లువెత్తుతున్నాయి. ఎట్టకేలకు ఎంపీ బైరెడ్డి శబరి సాధించారంటూ పట్టణ ప్రముఖులు, ఉద్యోగులు అభినందిస్తున్నారు. ఈ మేరకు నంద్యాల మీదుగా రైలు వెళ్లే సమయాన్ని సైతం ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ప్రస్తుతం నంద్యాల మీదుగా నడుస్తున్న డోన్ బి గుంటూరు ట్రైన్ (17227/28) ను రెండువైపుల పొడిగించడమైనదని చెప్పారు. ఇక నుంచి ఈ ట్రైన్ ధర్మవరంలో ప్రారంభమై 2 లో..

### అటల్ జీ విగ్రహావిష్కరణలో

## పాల్గొన్న సీఎం



- సుపరిపాలన దినోత్సవానికి అటల్ జీ జీవితం ప్రతీక
- అమరావతి నిర్మాణానికి అటల్ జీ స్ఫూర్తి మార్గదర్శకం

మన గళం, అమరావతి :భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని సుపరిపాలన దినోత్సవంగా పాటించడం ఆయన జీవిత విలువలకు తగిన గౌరవమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 2 లో..

## రుషికొండ ఐకానిక్ ప్రాజెక్టుపై లగ్జరీ హోటల్ బ్రాండ్ల ఆసక్తి

- తాజ్, లీలా, అట్మాస్ఫియర్ కోర్ సంస్థల ముందడుగు - ప్రీమియం టూరిజం కేంద్రంగా రుషికొండ అభివృద్ధి



మన గళం, విశాఖపట్నం :విశాఖపట్నంలోని రుషికొండ ఐకానిక్ ప్రాజెక్టుపై దేశ, అంతర్జాతీయ స్థాయి లగ్జరీ హోటల్ బ్రాండ్లు ఆసక్తి చూపుతున్నాయి. రుషికొండలో నిర్మించిన ఐకానిక్ భవనాలను నిర్వహించేందుకు తాజ్ గ్రూప్, ది లీలా గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి ప్రముఖ సంస్థలు ముందుకు రావడం విశేషంగా మారింది. ఈ ప్రాజెక్టు అమలుతో రుషికొండ ప్రాంతం ప్రీమియం లగ్జరీ టూరిజం, హాస్పిటాలిటీ గమ్యస్థానంగా రూపాంతరం చెందనుందని అధికారులు భావిస్తున్నారు. సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ఈ ఐకానిక్ భవనాలు, లగ్జరీ హోటల్ సేవలతో కలిసి దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని 2 లో..

## 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ప్రారంభం

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్న మంత్రి అచ్చన్నాయుడు



మన గళం, నిమ్మాడ : శ్రీకాకుళం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 90వ ఏడాదిలోకి ప్రవేశిస్తున్న శుభసందర్భంగా 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. సామాన్య ప్రజలు, రైతుల పొదుపుపై గరిష్ట లాభం చేకూర్చాలనే 2 లో..

# సంతాలి భాషలో భారత రాజ్యాంగం విడుదల

సంతాలి భాషలో భారత రాజ్యాంగాన్ని విడుదల చేశారు. ఓల్ చికీ లిపిలో ముద్రితమైన ఈ రాజ్యాంగ ప్రతిని ఆవిష్కరించడం సంతాలి ప్రజలందరికీ గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇప్పుడు సంతాలి భాషలో అందుబాటులోకి రావడం ఎంతో ఆనందకరమని అన్నారు. తమ స్వభాషలో రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకునే అవకాశం సంతాలి ప్రజలకు కలుగుతుందని, ఇది ప్రజాస్వామ్య విలువలను మరింత బలపరుస్తుందని తెలిపారు. సంతాలి భాషలో, ఓల్ చికీ లిపిలో రాజ్యాంగం విడుదల కావడం ద్వారా సంతాలి ప్రజల్లో చట్టస్పృహ, హక్కులపై అవగాహన మరింత పెరుగుతుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ వైవిధ్యాన్ని గౌరవిస్తూ, ప్రతి భాషకు సమాన గౌరవం ఇవ్వడమే భారత రాజ్యాంగ ఆత్మ అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొనగా, సంతాలి భాషాభిమానులు ఈ నిర్ణయాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు.

# క్రిస్మస్ ఉదయ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ



ఈ ప్రార్థన కార్యక్రమం ప్రేమ, శాంతి, కరుణ వంటి శాశ్వత విలువల సందేశాన్ని ప్రతిబింబించిందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ మానవత్వం, పరస్పర గౌరవం, సహనం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు. ఏసు ప్రభువు బోధనలు ప్రజలను ఐక్యత మార్గంలో నడిపించే మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. క్రిస్మస్ ఆత్మస్ఫూర్తి దేశ సమాజంలో సౌహార్దం, సద్భావన, పరస్పర ప్రేమను మరింత బలోపేతం చేయాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మంచి మనసుతో, శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ సందర్భంగా దేశవ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించగా, ప్రధాని మోదీ పాల్గొన్న ఈ కార్యక్రమం శాంతియుత వాతావరణంలో జరిగింది. ఆయన సందేశం దేశ ప్రజల్లో విస్తృత స్పందనను పొందింది.

# నేవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సేవలు ప్రారంభం



అధికారులు తెలిపారు. విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కట్టుదిట్టంగా అమలు చేస్తోంది. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టి, విమానాల రాకపోకలు సురక్షితంగా, సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వృత్తిపరమైన నైపుణ్యం, పూర్తి సిద్ధతతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది విమానాశ్రయ భద్రతను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల భద్రతతో పాటు విమానాశ్రయ ఆస్తుల రక్షణకు అత్యున్నత ప్రమాణాలతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న నేవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం విమాన సేవల ప్రారంభంతో దేశ విమానయాన రంగంలో కీలక పాత్ర పోషించనుందని అధికారులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో దేశీయ, అంతర్జాతీయ విమాన రాకపోకలు మరింత పెరగనున్నట్లు వెల్లడించారు.

# సాధించారు !



అనంతపురం, గుత్తి, గుంతకల్లు, డోన్, నంద్యాల, గుంటూరు, విజయవాడ, నర్సాపూర్ వరకు ప్రయాణిస్తుందన్నారు. ఈ ట్రైన్ నెంబరు 17282/81 గా మార్పు కూడా చేశారని, ధర్మవరంలో తెల్ల వారుజామున 4:30 గంటలకు ప్రారంభమై నంద్యాలజిల్లా డోన్ కు ఉదయం 8:15 గంటలకు, జిల్లా కేంద్రం నంద్యాలకు 10:30 గంటలకు చేరుకుంటుందన్నారు. గుంటూరుకు 4:15 గంటలకు చేరుకొని విజయవాడకు సాయంత్రం 6:00 గంటలకు, నర్సాపూర్ కు రాత్రి 8:30 గంటలకు చేరుకుంటుందని వివరించారు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ లో ఉదయం 6:15 గంటలకు ప్రారంభమై, విజయవాడకు 10:00 గంటలకు, గుంటూరు 12:00 గంటలకు, జిల్లా కేంద్రం నంద్యాలకు సాయంత్రం 6:00 గంటలకు చేరుకుంటుందన్నారు. డోన్ కు 8:00 గంటలకు, గుంతకల్ కు రాత్రి 10:00 గంటలకు, ధర్మవరం కు అర్ధరాత్రి 12:30 కు చేరుకుంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# అటల్ జీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు

నాయుడు అన్నారు. అటల్ జీ 101వ జయంతి సందర్భంగా అమరావతి సమీపంలోని వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన అటల్ జీ విగ్రహాన్ని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అటల్ జీ జీవితం సుపరిపాలనకు, ప్రజాసేవకు ఒక జీవంత మార్గదర్శకమని పేర్కొన్నారు. నిజాయితీ, వినయం, దూరదృష్టి వంటి విలువలను ఆచరణలో చూపిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అటల్ జీ స్ఫూర్తి ఎప్పటికీ దారిదీపమని ముఖ్యమంత్రి తెలిపారు. వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన అటల్ జీ విగ్రహం సుపరిపాలన, ప్రజాహిత పాలనకు శాశ్వత ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అటల్ జీ జీవితం, ఆయన బోధనలు ప్రజాసేవలో నిబద్ధత, కరుణ, దూరదృష్టితో పని చేయాలని ప్రతి ఒక్కరికీ సందేశం ఇస్తాయని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.



ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి అంకితంగా పనిచేయడమే అటల్ జీకి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

# రుషికొండ ఐకానిక్ ప్రాజెక్టుపై లగ్జరీ హోటల్ బ్రాండ్ల ఆసక్తి

అంచనా వేస్తున్నారు. రుషికొండ ఐకానిక్ ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నం హైఎండ్ టూరిజానికి కీలక కేంద్రంగా మారనుంది. అంతర్జాతీయ స్థాయి హోటల్ బ్రాండ్లు అడుగుపెట్టడం వల్ల నగరానికి గ్లోబల్ బ్రాండింగ్ లభించడమే కాకుండా, పెట్టుబడిదారుల విశ్వాసం మరింత బలపడనుందని నిపుణులు అభిప్రాయప డుతున్నారు. పర్యాటక రంగ విస్తరణతో పాటు ఉపాధి అవకాశాలు పెరగడం, అనుబంధ రంగాల్లో ఆర్థిక చలనం రావడం ఈ ప్రాజెక్టు ద్వారా సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. రుషికొండ అభివృద్ధి విశాఖపట్నాన్ని అంతర్జాతీయ టూరిజం మ్యాప్‌లో మరింత బలంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

# ‘నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం’ ప్రారంభం

ఉద్దేశంతో ఈ ప్రత్యేక పథకాన్ని రూపొందించినట్లు మంత్రి వివరించారు. ఈ పథకం కింద సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ, ఇతర ఖాతాదారులకు 8.5 శాతం వడ్డీ అందించనున్నట్లు తెలిపారు. 900 రోజుల కాలపరిమితి కలిగిన ఈ డిపాజిట్ పథకం ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు అలవాటును ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఆర్థికంగా బలం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చన్నాయుడు స్పష్టం చేశారు. ఈ పథకాన్ని రైతులు, సామాన్య ప్రజలు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి మరోసారి పునరుద్ఘాటించారు. సహకార బ్యాంకుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. శ్రీకాకుళం డీసీసీబీ అమలు చేస్తున్న ఇలాంటి పథకాలు గ్రామీణాభివృద్ధికి మరింత దోహదపడతాయని అన్నారు.

# సుపరిపాలన దినోత్సవానికి అమరావతి వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

- కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి స్వాగతం
- సీఎం చంద్రబాబు నివాసానికి చేరుకున్న కేంద్రమంత్రి
- పరస్పర అంశాలపై మర్యాదపూర్వక భేటీ





మన గళం, అమరావతి : సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అమరావతి విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎం నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో సుపరిపాలన దినోత్సవ ప్రాముఖ్యతతో పాటు రాష్ట్రాభివృద్ధి, పరిపాలనా అంశాలపై సానుకూల చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విజయవంతంగా సాగేందుకు పరస్పర సహకారం అవసరమని నేతలు అభిప్రాయపడ్డారు.

# నూతన సంవత్సర వేడుకల వేళ ముమ్మర తనిఖీలు

మన గళం, హైదరాబాద్ : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా బుధవారం నుంచి ప్రత్యేకంగా ‘డ్రంక్ అండ్ డ్రైవ్’ సోదాలను ప్రారంభించారు. ఈ స్పెషల్ డ్రైవ్ డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. తొలి రోజైన బుధవారం ఒక్కరోజులోనే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 304 మందిని పోలీసులు పట్టుకున్నారు. వీరిలో ఒక మైనర్ కూడా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి నుంచి మొత్తం 304 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు. నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా జరుపుకోవాలని, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించిన వారు వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు.

శుక్రవారం
26 - 12 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఆదోని ను జిల్లాగా ప్రకటిస్తేనే ఆలూరు ప్రాంత అభివృద్ధి

– రిలే దీక్షల్లో మద్దతుగా వాల్మీకి జేఏసీ నాయకులు. – ఆలూరు దీక్ష శిబిరంలో నినాదాలు చేస్తున్న వాల్మీకి నాయకులు.






(ఆలూరు మనగళం) : వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని ను జిల్లాగా ప్రకటించాలని వాల్మీకి జేఏసీ నాయకులు అరికేర వెంకటేష్, ఎల్లర్తి అర్జున్, భాస్కర్ నాయుడు, వరుణ్, వాల్మీకి వీరేష్, కురుకుంద శ్రీరాములు, సూరి, వినయ్ అన్నారు. గురువారం ఆలూరు బస్టాండ్ లో ఆదోని జిల్లా సాధన కోసం ఆలూరు జె ఏ సి అద్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 14 రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో వాల్మీకి నాయకులు అర్జున్, వెంకటేష్, భాస్కర్, వీరేష్, వరుణ్ శ్రీరాములు, కూర్చున్నారు. వీరికి ఆలూరు జె ఏ సి నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, ఎల్లప్ప, చంద్రకాంత్ రెడ్డి, రామాంజినేయులు, చాపల గోపాల్ సంగీబావం ప్రకటించారు. వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, ఆదోని ను జిల్లాగా ప్రకటించే వరకు రిలే దీక్షలకు వాల్మీకి సంఘాల మద్దతు ఉంటుందన్నారు. ఇందుకోసం పార్టీలకు అతీతంగా వాల్మీకి సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. పశ్చిమ ప్రాంతమైన ఆలూరులో ప్రాజెక్టులు రావాలన్న, నిరుద్యోగ సమస్య తీరి వలసలు ఆపాలన్న ఆదోని జిల్లా అవసరం ఎంతైనా ఉందనీ వాల్మీకి నాయకులు అన్నారు.

# గ్రామసభలలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రైతులకు రాజ ముద్ర తో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు తీసుకుని కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల తేదీల గురించి రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియచేస్తారని, ఆ రోజున రైతులు గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# జనవరి 2 నుండి 9 వరకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

– నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

మనగళం, నంద్యాల: రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు, తిరిగి సర్వే చేయబడిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను 2026 జనవరి 2 నుండి 9 వరకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భూమి, పట్టాదార్ పాస్ పుస్తకాలపై హక్కులు చట్టం, 1971 ప్రకారం, పునఃసర్వేలో భాగంగా రూపొందించిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నాన్ని చేర్చడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సజావుగా, పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సందర్భంగా జనవరి 2 నుండి 9 వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, అర్హులైన పట్టాదారులకు ఎటువంటి పొరపాట్లు లేకుండా పాస్ పుస్తకాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పంపిణీ ప్రక్రియలో వెబ్‌ల్యాండ్ రికార్డులతో ముద్రిత పాస్ పుస్తకాలను పూర్తిగా క్రాస్ చెక్ చేయాలని, సంబంధిత పట్టాదారుల బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా మాత్రమే పాస్ పుస్తకాలు అందజేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన బయోమెట్రిక్ పరికరాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. వీఆర్వోల ద్వారా ఆన్‌లైన్ ఈకేవైసీ అప్లికేషన్ ఉపయోగించి పంపిణీ ప్రక్రియ చేపట్టాలని, లబ్ధిదారుల నుండి సరైన రసీదును రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అలాగే, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలను తిరిగి సేకరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సహా అన్ని వాటాదారులకు షెడ్యూల్‌ను ముందుగానే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంపిణీ కార్యక్రమం సజావుగా, సమయపాలనతో జరగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వారీ పంపిణీ షెడ్యూల్‌ను ఈ నెల 30 నాటికి భూపరిపాలన



ప్రధాన కమిషనర్ కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయుతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# హాలహర్వి ఎస్సై ను సన్మానించిన ఆలూరు ఏపీయూడబ్ల్యూజే నాయకులు.

( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గం, హాలహర్వి మండలం నూతన ఎస్సై ఈశ్వర రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆలూరు (మీడియా మిత్రులు) ఏపీయూడబ్ల్యూజే నాయకులు. ఎస్సై ఈశ్వర రావుకు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించిన ఆలూరు ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు అటికెలగుండు వాల్మీకి గోపాల్ నాయుడు మరియు ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు వాల్మీకి వీరేష్, ఎర్రిస్వామి. ఆంధ్ర మరియు కర్ణాటక సరిహద్దులో ఉన్నటువంటి హాలహర్వి మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అరికట్టాలని, మరియు శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై ఈశ్వర రావును కోరారు.



# గిరక పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు

– అందజేసిన జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్...





నందవరం డిసెంబర్ 25 మనగళం న్యూస్ : నందవరం మండల పరిధిలోనే స్థానిక మాచపురం గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జరిగినటువంటి అంగరంగ వైభవంగా రెండు ఎద్దుల గిరక పోటీలు క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించడం జరిగింది పి కోటకొండ ఎద్దులు 3187 అడుగులు దూరం అలాగే 20వేల రూపాయలు మొదటి బహుమతి అందుకున్నారు. రెండవ బహుమతి లచ్చమారి గ్రామం ఎద్దుల 3103అడుగుల దూరం లాగి రెండవ బహుమతి 15000 రూపాయలు అందుకున్నారు 3 హనుమాపురం గ్రామానికి చెందిన ఎద్దులు 3 వేలు అడుగులు లాగి 10000 రూపాయలు అందుకున్నారు 4 గుడికల్లు గ్రామానికి చెందిన ఎద్దులు 2907 లాగి 8 వేల రూపాయలు అందుకున్నారు 5. గద్వాల జిల్లా గట్టు గ్రామానికి చెందిన ఎద్దులు 2804 అడుగుల దూరాన్ని లాగి 5000 రూపాయలను సొంతం చేసుకున్నారు 6. మాచపురం గ్రామానికి చెందిన ఎద్దులు 2769 అడుగులు లాగి 3వేల రూపాయలను సొంతం చేసుకున్నారు సందర్భంగా వచ్చిన వరకు గెలుపు ఓటమిలో సహజమేనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నందవరం ఎస్సై తిమ్మారెడ్డి టీడీపీ మండల కన్వీనర్ ఖాసింవలి సీనియర్ నాయకులు నడిపి పీర్సబ్ నాగలదిన్నె రంగయ్య శెట్టి సుధీరు కిషోర్ మాచపురం ఎస్ బడేసాబ్ సద్దాం హుస్సేన్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు






# సి ఎస్ ఐ చర్చి నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల

మన గళండోన్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదరసోదరీమణులతో కలిసి పండుగను జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అనేది ప్రేమ, క్షమ, త్యాగం మరియు మానవత్వ విలువలను బలపరచే పర్వదినమని పేర్కొన్నారు. మతభేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా జీవిస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా క్రైస్తవ సమాజానికి హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు, క్రైస్తవ సంఘ నాయకులు, యువత, మహిళలు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో ఆధ్యాత్మికంగా సాగింది. అనంతరం ఎమ్మెల్యే ని చర్చి ప్రతినిధులు సత్కరించారు.డోన్ పట్టణంలో మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు పలువురు అభినందించారు.




# వీర బాల్ దివస్: వయసు చిన్నదైనా త్యాగం అనంతం



మన గళం : భారతదేశ చరిత్రలో త్యాగం, ధైర్యం, ఆత్మగౌరవం గురించి మాట్లాడినప్పుడు వయసు ఎప్పుడూ అడ్డంకి కాలేదు. ఈ సత్యాన్ని అత్యంత స్పష్టంగా నిరూపించిన ఘట్టమే సాహిబ్జాదాల త్యాగం. అదే త్యాగాన్ని జాతి స్మృతిలో నిలిపేందుకు డిసెంబర్ 26ను దేశవ్యాప్తంగా 'వీర బాల్ దివస్'గా పాటిస్తున్నారు. సికు? మత గురువు  కుమారులు చేసిన అమర త్యాగం భారత జాతి ఆత్మను నేటికీ కదిలిస్తూనే ఉంది.

సాహిబ్జాదాల కథ భారత చరిత్రలో అత్యంత హృదయ విదారకమైన అధ్యాయాల్లో ఒకటి. మొఘల్ పాలన కాలంలో మత స్వేచ్ఛ అణచివేయబడిన సందర్భంలో, ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడేందుకు గురు గోబింద్ సింగ్ తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన కుమారులు కూడా అదే మార్గాన్ని అనుసరించారు. వయసులో చిన్నారులే అయినా, వారి మనసులో భయం కాదుధర్మబద్ధతే నిలిచింది. బలవంతపు మతమార్పిడులకు లొంగక, తమ విశ్వాసాన్ని వదలకుండా ప్రాణత్యాగానికి సిద్ధపడిన సాహిబ్జాదాలు భారత చరిత్రలో అపూర్వ ఉదాహరణగా నిలిచారు.

వీర బాల్ దివస్ కేవలం ఒక చారిత్రక సంఘటనను స్మరించుకునే రోజు మాత్రమే కాదు. ఇది బాల్యంలోనే ధైర్యం ఎలా ఉండగలదో, విలువలు ఎంత బలంగా నాటుకుపోతే ప్రాణాలకైనా త్యాగం చేయగల స్థాయికి మనిషి ఎదగగలడో చెప్పే రోజు. నేటి కాలంలో పిల్లల ప్రపంచం పరీక్షలు, ర్యాంకులు, పోటీలు, భౌతిక విజయాల చుట్టూ తిరుగుతున్న వేళ వీర బాల్ దివస్ ఒక విరామం లాంటిది. ఇది పిల్లలకు "జీవితంలో గెలుపు అంటే విలువలను కాపాడుకోవడమే" అని నేర్పే రోజు.



ఈ దినాన్ని జాతీయ స్థాయిలో పాటించడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం బాలలలో దేశభక్తి, ధైర్యం, త్యాగ భావనలను నాటడం. పుస్తకాలలో చరిత్రగా చదివి మరిచిపోకుండా, జీవన విలువలుగా ఆచరించే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం. అందుకే పాఠశాలలు, కళాశాలలు, సామాజిక వేదికలలో సాహిబ్జాదాల కథలను పిల్లలకు వివరించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇది విద్యకు కొత్త నిర్వచనాన్ని ఇస్తుందిపరీక్షల్లో మార్కులు కాదు, జీవితంలో నిలబడే విలువలే అసలైన విద్య అని గుర్తు చేస్తుంది.


వీర బాల్ దివస్ భారత సమాజానికి ఒక లోతైన ప్రశ్నను ఎదురుపెడుతుంది. మనం పిల్లలను కేవలం విజయవంతమైన వ్యక్తులుగా తయారు చేస్తున్నామా? లేక సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుతున్నామా? సాహిబ్జాదాల త్యాగం చెబుతున్నది ఒక్కటే వయసు చిన్నదైనా, నైతిక బలం ఉంటే చరిత్రను మార్చగల శక్తి మనిషిలో ఉంటుంది. ఈ సందేశం నేటి తరం పిల్లలకు అత్యంత అవసరం.

దేశభక్తి అంటే కేవలం నినాదాలు కాదు, కేవలం వేడుకలు కాదు. అది అవసరమైన సమయంలో ధర్మం కోసం నిలబడే ధైర్యం. సాహిబ్జాదాల జీవితాలు ఇదే చెబుతున్నాయి. వారు ఆయుధాలతో యుద్ధం చేయలేదు, కానీ తమ విశ్వాసంతోనే అణచివేతను ఎదుర్కొన్నారు. ఈ త్యాగం భారతదేశంలో మత స్వేచ్ఛ, ఆత్మగౌరవం, న్యాయం వంటి విలువలకు బలమైన పునాది వేసింది.

నేటి భారతదేశంలో వీర బాల్ దివస్ ప్రాముఖ్యత మరింత పెరిగింది. సామాజిక ఒత్తిళ్లు, భయాలు, అసమానతల మధ్య పెరుగుతున్న పిల్లలకు ఈ రోజు ఒక ఆశాకిరణం. "నిజం వైపు నిలబడితే ఒంటరిగా ఉన్నా గెలుస్తాం" అనే నమ్మకాన్ని ఇది నాటుతుంది. ఇది భవిష్యత్తు భారతానికి అవసరమైన ధైర్యమైన పౌరుల నిర్మాణానికి దోహదపడుతుంది.

మొత్తానికి వీర బాల్ దివస్ ఒక స్మరణ దినం కాదుఒక దిశానిర్దేశం. చిన్న వయసులోనే దేశానికి, ధర్మానికి అర్పించిన సాహిబ్జాదాల త్యాగం తరతరాలకు మార్గదర్శకం. వారి వీరత్వం భారత జాతికి శాశ్వత గర్వకారణం. పిల్లల హృదయాల్లో ధైర్యం నాటే ప్రతి ప్రయత్నం, సాహిబ్జాదాల త్యాగానికి నిజమైన నివాళి అవుతుంది.

# పండుగల ఆడంబరం – పెరుగుతున్న అప్పులు



మన గళం : పండుగ అంటే ఆనందం, వెలుగులు, కుటుంబ కలయిక. కానీ నేటి భారత సమాజంలో పండుగ అనగానే మరో విషయం తప్పనిసరిగా గుర్తుకు వస్తోంది ఖర్చు. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకు పండుగలు సంబరాల కంటే ఆర్థిక ఒత్తిడిగా మారుతున్నాయన్న వాస్తవం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. కొత్త బట్టలు, బహుమతులు, అలంకరణలు, విందులు, సామాజిక ఆచారాలు%ా% ఇవన్నీ కలిసి పండుగలను ఆనందానికి బదులు అప్పుల పండుగలుగా మార్చుతున్నాయి.

ఒకప్పుడు పండుగ అంటే అవసరమైనంత ఖర్చుతో, పరిమిత ఆనందంతో జరుపుకునే సంస్కృతి ఉండేది. కానీ కాలం మారింది. పండుగ అంటే "ఇతరులకంటే తక్కువ కాకూడదు" అనే పోలిక మొదలైంది. పొరుగింటి బట్టలు, బంధువుల ఖర్చులు, సోషల్ మీడియాలో కనిపించే ఆడంబరమధ్యతరగతి కుటుంబాలపై మౌన ఒత్తిడిగా మారాయి. అవసరం ఉందా లేదా అనే ప్రశ్న కంటే, "చేయాల్సిందే" అనే భావన బలపడింది.

ఈ ఆడంబర సంస్కృతికి ప్రధాన ఇంధనం సులభంగా లభిస్తున్న రుణ వ్యవస్థ. క్రెడిట్ కార్డులు, ఈఎంఐలు, తక్షణ రుణాలు పండుగలను మరింత ఖరీదైనవిగా మార్చాయి. "ఇప్పుడే కొనండి%ా% తర్వాత చెల్లించండి" అనే విధానం మధ్యతరగతికి ఒక మాయాజాలంలా కనిపిస్తోంది. కానీ ఆ 'తర్వాత' నెలల తరబడి వచ్చే ఈఎంఐల రూపంలో కుటుంబ బడ్జెట్‌ను గట్టిగా పట్టేస్తోంది. ఒక పండుగ కోసం తీసుకున్న అప్పు, మరుసటి నెలల కుటుంబ ఖర్చులను కుదించేస్తోంది.

ఈ పరిస్థితి మానసిక ఒత్తిడినీ పెంచుతోంది. పండుగ ముగిసిన వెంటనే ఆనందం తగ్గిపోతుంది. మిగిలేది అప్పుల భారం, లెక్కల ఆందోళన. పిల్లల చదువు ఖర్చులు, ఇంటి అద్దె, వైద్యం వంటి అవసరాలు పక్కకు నెట్టబడి, పండుగ ఖర్చుల చెల్లింపులు ముందుకు వస్తున్నాయి. బయటకు నవ్వుతూ పండుగ జరుపుకున్న మధ్యతరగతి కుటుంబం, లోపల మాత్రం ఆర్థిక భయంతో సతమతమవుతోంది.

ఇందులో మహిళలపై పడుతున్న భారం కూడా తక్కువ కాదు. పండుగ ఏర్పాట్లు, వంటలు, బహుమతుల ఎంపిక, ఖర్చుల నిర్వహణ వారిపైనే ఎక్కువగా పడుతున్నాయి. ఒకవైపు సంబరాలు సజావుగా సాగాలి, మరోవైపు ఖర్చులు మించకూడదు అనే ద్వంద్వ బాధ్యత మహిళలను మౌన ఒత్తిడికి గురి చేస్తోంది. ఈ శ్రమ కనిపించదు, కానీ ప్రభావం తీవ్రంగా ఉంటుంది.

పండుగల ఆడంబరం పిల్లలపై కూడా ప్రభావం చూపుతోంది. "కొత్తది కొనాలి", "మిత్రుల దగ్గర ఉన్నదే మనకూ కావాలి" అనే భావన చిన్న వయసులోనే నాటుకుపోతోంది. దీనివల్ల వినియోగవాదం ఒక విలువగా మారుతోంది. పండుగ అంటే పంచుకోవడం, కలిసి ఉండడం అనే భావన కంటే, కొనుగోలు చేయడం అనే భావనే పిల్లల మనసుల్లో బలపడుతోంది.



అయితే ఈ పరిస్థితికి పరిష్కారం లేదని కాదు. పండుగల అసలైన అర్థాన్ని తిరిగి గుర్తించడమే మొదటి అడుగు. అవసరానికి మించి ఖర్చు చేయకుండా, పరిమితుల్లో ఆనందం వెతకడం నేర్చుకోవాలి. సామాజిక పోలికలకు లొంగకుండా, కుటుంబ స్థితికి అనుగుణంగా సంబరాలు జరుపుకోవడమే నిజమైన ఆర్థిక వివేకం. పిల్లలకు కూడా ఇదే నేర్పించాల్సిన అవసరం ఉంది.

మొత్తానికి పండుగలు ఆనందాన్ని పంచాల్సినవి. కానీ అవే అప్పుల బారంగా మారితే, ఆ ఆనందం తాత్కాలికమే. మధ్యతరగతి జీవితం ఇప్పటికే అనేక ఒత్తిళ్లతో నడుస్తోంది. పండుగలు ఆ భారాన్ని తగ్గించాలి కానీ పెంచకూడదు. ఆడంబరాల కంటే ఆత్మీయతకు విలువ ఇచ్చినప్పుడే పండుగకు నిజమైన అర్థం వస్తుంది. లేకపోతే ప్రతి పండుగ ముగిసిన తర్వాత మిగిలేది ఒకే మాట సంబరం అయిపోయింది... అప్పులు మిగిలాయి.

శుక్రవారం
26 - 12 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## బాక్సింగ్ డే: పండుగ ముగిసిన తర్వాత కూడా మిగిలే మానవత్వపు వెలుగు

క్రిస్మస్ పండుగ ఆనందం, ఆడంబరాలు, వెలుగులతో ముగిసిన వెంటనే వచ్చే డిసెంబర్ 26ను ప్రపంచంలోని అనేక దేశాలు బాక్సింగ్ డేగా పాటిస్తున్నాయి. ఇది కేవలం మరో సెలవు రోజు కాదు. పండుగ అనంతరం సమాజం తన మనస్సును ఒకసారి వెనక్కి తిప్పుకుని ఆలోచించుకునే రోజు ఇది. ఆనందం ఎవరిదాకా చేరింది? ఎవరు దూరమయ్యారు? ఎవరి శ్రమతో ఈ సంబరం సాధ్యమైంది? అనే ప్రశ్నలకు సమాధానం వెతికే రోజు బాక్సింగ్ డే. బాక్సింగ్ డే పుట్టుక బ్రిటిష్ సమాజంలోని సేవ యజమాని సంబంధాల్లో దాగి ఉంది. ఒకప్పుడు పెద్ద ఇళ్లలో పనిచేసే సేవకులు క్రిస్మస్ రోజున కూడా నిరంతరం పని చేయాల్సి వచ్చేది. పండుగ ఆనందాన్ని ఆస్వాదించలేని వారి శ్రమకు గుర్తింపుగా, యజమానులు క్రిస్మస్ తర్వాతి రోజు వారికి బహుమతులు, డబ్బు, అవసరమైన వస్తువులను పెట్టెల్లో అందించేవారు. ఆ పెట్టెలే ఈ రోజుకు పేరుగా మారాయి. ఇది కేవలం దానం కాదు  శ్రమకు గౌరవం, మనిషికి విలువ ఇచ్చే ఒక సామాజిక ప్రకటన. కాలం మారినా బాక్సింగ్ డే ఆత్మ మారలేదు. సేవకులకే కాకుండా, సమాజంలోని బలహీన వర్గాలవైపు చూపు తిప్పే రోజుగా ఇది రూపాంతరం చెందింది. పండుగ సమయంలో ఎక్కువగా మాట్లాడని పేదరికం, అసమానతలు, నిర్లక్ష్యం వంటి అంశాలను ఈ రోజు మన ముందుకు తీసుకువస్తుంది. అనేక దేశాల్లో ఈ రోజున దాతృత్వ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా మారింది. పండుగ ఆనందం ఒక్క ఇంటి గడప దాటాలి అనే భావనకు ఇది నిలువెత్తు నిదర్శనం. కుటుంబ సంబంధాల పరంగా కూడా బాక్సింగ్ డే ప్రత్యేకమైనది. క్రిస్మస్ రోజున ఉన్న సందడి, ఆర్భాటం తగ్గిన తర్వాత, మరుసటి రోజు కుటుంబ సభ్యులు ప్రశాంతంగా కలిసి కూర్చునే అవకాశం లభిస్తుంది. మాట్లాడని మాటలు, పంచుకోని భావాలు, మరిచిపోయిన అనుబంధాలు ఈ రోజున మళ్లీ గుర్తుకు వస్తాయి. బహుమతుల కంటే సమయం విలువైనదని, మాటల కంటే మౌనం కూడా బంధాలను బలపరుస్తుందని ఈ రోజు నిశ్శబ్దంగా నేర్పుతుంది.

క్రీడలు బాక్సింగ్ డేకు మరో ప్రత్యేక గుర్తింపును అందించాయి. క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడలు ఈ రోజున పెద్ద ఎత్తున జరుగుతాయి. స్టేడియాలు, టెలివిజన్లు, ఇళ్లలో కుటుంబాలు కలిసి క్రీడలను ఆస్వాదించడం ఒక సామాజిక వేడుకగా మారింది. ఇది కేవలం వినోదం మాత్రమే కాదు భిన్న వర్గాలు, భిన్న అభిప్రాయాలు కలిగిన ప్రజలను ఒక్కచోట చేర్చే ఒక సామాజిక శక్తి. క్రీడల ద్వారా ఐక్యతను పెంపొందించే రోజు ఇది. ఆధునిక కాలంలో బాక్సింగ్ డే ప్రాధాన్యం మరింత పెరిగింది. వినియోగవాదం పెరిగిన ఈ యుగంలో, పండుగలంటే కొనుగోళ్లు, ఆఫర్లు, పోటీలు అన్న భావన బలపడుతోంది. ఈ నేపథ్యంలో బాక్సింగ్ డే ఒక విరామం లాంటిది. “ఎంత ఖర్చు చేశాం?” కంటే “ఎవరికి సహాయం చేశాం?” అనే ప్రశ్న వేయించే రోజు ఇది. మన ఆనందానికి మూలం ఇతరుల శ్రమేనన్న సత్యాన్ని గుర్తు చేసే రోజు ఇది. భారతదేశంలో బాక్సింగ్ డేను అధికారికంగా పెద్దగా పాటించకపోయినా, ఈ రోజు ఇచ్చే సందేశం మన సమాజానికి అత్యంత అవసరం. పండుగల సమయంలో ఆడంబరాలకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ కాలంలో, సేవకులు, కార్మికులు, రోజువారీ కూలీలు చేసే కృషిని గుర్తించడం చాలా ముఖ్యం. వారి శ్రమ లేకుండా ఏ పండుగ కూడా సంపూర్ణం కాదన్న నిజాన్ని బాక్సింగ్ డే మనకు మళ్లీ గుర్తు చేస్తుంది. మొత్తానికి బాక్సింగ్ డే ఒక తేదీ కాదు, ఒక ఆలోచన. పండుగ ముగిసిన తర్వాత కూడా మానవత్వం మిగలాలి అనే సందేశం. బహుమతుల పెట్టెల కన్నా గొప్పది మన మనసు తెరవడం అనే భావన. సమాజంలో చివరి వ్యక్తి వరకు ఆనందం చేరినప్పుడే పండుగకు నిజమైన అర్థం ఉంటుందన్న సత్యానికి బాక్సింగ్ డే ఒక మౌనమైన కానీ బలమైన గుర్తు.క్రిస్మస్ పండుగ ఆనందం, ఆడంబరాలు, వెలుగులతో ముగిసిన వెంటనే వచ్చే డిసెంబర్ 26ను ప్రపంచంలోని అనేక దేశాలు బాక్సింగ్ డేగా పాటిస్తున్నాయి. ఇది కేవలం మరో సెలవు రోజు కాదు. పండుగ అనంతరం సమాజం తన మనస్సును ఒకసారి వెనక్కి తిప్పుకుని ఆలోచించుకునే రోజు ఇది. ఆనందం ఎవరిదాకా చేరింది? ఎవరు దూరమయ్యారు? ఎవరి శ్రమతో ఈ సంబరం సాధ్యమైంది? అనే ప్రశ్నలకు సమాధానం వెతికే రోజు బాక్సింగ్ డే.

బాక్సింగ్ డే పుట్టుక బ్రిటిష్ సమాజంలోని సేవ యజమాని సంబంధాల్లో దాగి ఉంది. ఒకప్పుడు పెద్ద ఇళ్లలో పనిచేసే సేవకులు క్రిస్మస్ రోజున కూడా నిరంతరం పని చేయాల్సి వచ్చేది. పండుగ ఆనందాన్ని ఆస్వాదించలేని వారి శ్రమకు గుర్తింపుగా, యజమానులు క్రిస్మస్ తర్వాతి రోజు వారికి బహుమతులు, డబ్బు, అవసరమైన వస్తువులను పెట్టెల్లో అందించేవారు. ఆ పెట్టెలే ఈ రోజుకు పేరుగా మారాయి. ఇది కేవలం దానం కాదు  శ్రమకు గౌరవం, మనిషికి విలువ ఇచ్చే ఒక సామాజిక ప్రకటన. కాలం మారినా బాక్సింగ్ డే ఆత్మ మారలేదు. సేవకులకే కాకుండా, సమాజంలోని బలహీన వర్గాలవైపు చూపు తిప్పే రోజుగా ఇది రూపాంతరం చెందింది. పండుగ సమయంలో ఎక్కువగా మాట్లాడని పేదరికం, అసమానతలు, నిర్లక్ష్యం వంటి అంశాలను ఈ రోజు మన ముందుకు తీసుకువస్తుంది. అనేక దేశాల్లో ఈ రోజున దాతృత్వ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా మారింది. పండుగ ఆనందం ఒక్క ఇంటి గడప దాటాలి అనే భావనకు ఇది నిలువెత్తు నిదర్శనం. కుటుంబ సంబంధాల పరంగా కూడా బాక్సింగ్ డే ప్రత్యేకమైనది. క్రిస్మస్ రోజున ఉన్న సందడి, ఆర్భాటం తగ్గిన తర్వాత, మరుసటి రోజు కుటుంబ సభ్యులు ప్రశాంతంగా కలిసి కూర్చునే అవకాశం లభిస్తుంది. మాట్లాడని మాటలు, పంచుకోని భావాలు, మరిచిపోయిన అనుబంధాలు ఈ రోజున మళ్లీ గుర్తుకు వస్తాయి. బహుమతుల కంటే సమయం విలువైనదని, మాటల కంటే మౌనం కూడా బంధాలను బలపరుస్తుందని ఈ రోజు నిశ్శబ్దంగా నేర్పుతుంది. క్రీడలు బాక్సింగ్ డేకు మరో ప్రత్యేక గుర్తింపును అందించాయి. క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడలు ఈ రోజున పెద్ద ఎత్తున జరుగుతాయి. స్టేడియాలు, టెలివిజన్లు, ఇళ్లలో కుటుంబాలు కలిసి క్రీడలను ఆస్వాదించడం ఒక సామాజిక వేడుకగా మారింది. ఇది కేవలం వినోదం మాత్రమే కాదు భిన్న వర్గాలు, భిన్న అభిప్రాయాలు కలిగిన ప్రజలను ఒక్కచోట చేర్చే ఒక సామాజిక శక్తి. క్రీడల ద్వారా ఐక్యతను పెంపొందించే రోజు ఇది. ఆధునిక కాలంలో బాక్సింగ్ డే ప్రాధాన్యం మరింత పెరిగింది. వినియోగవాదం పెరిగిన ఈ యుగంలో, పండుగలంటే కొనుగోళ్లు, ఆఫర్లు, పోటీలు అన్న భావన బలపడుతోంది. ఈ నేపథ్యంలో బాక్సింగ్ డే ఒక విరామం లాంటిది. “ఎంత ఖర్చు చేశాం?” కంటే “ఎవరికి సహాయం చేశాం?” అనే ప్రశ్న వేయించే రోజు ఇది. మన ఆనందానికి మూలం ఇతరుల శ్రమేనన్న సత్యాన్ని గుర్తు చేసే రోజు ఇది. భారతదేశంలో బాక్సింగ్ డేను అధికారికంగా పెద్దగా పాటించకపోయినా, ఈ రోజు ఇచ్చే సందేశం మన సమాజానికి అత్యంత అవసరం.

# సవరించినదా లేక ఆలస్యమా..

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : ఆదాయపు పన్ను శాఖ తాజాగా అనేక మంది పన్ను చెల్లింపుదారులకు సందేశాలు, ఈమెయిల్‌ల ద్వారా హెచ్చరికలు పంపుతోంది. ఇప్పటికే దాఖలు చేసిన ఆదాయపు పన్ను రిటర్న్‌లలో కొన్ని లోపాలు, అసమతుల్యతలు గుర్తించినట్లు, వాటి కారణంగా రీఫండ్ ప్రక్రియ నిలిపివేసినట్లు ఈ సమాచారంలో స్పష్టం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో డిసెంబర్ 31, 2025లోపు సరైన రిటర్న్‌ను తిరిగి దాఖలు చేయాలని పన్ను శాఖ సూచిస్తోంది. అయితే సవరించిన రిటర్న్ వేయాలా, లేక ఆలస్యమైన రిటర్న్ వేయాలా అనే సందేహం చాలా మందిని వేధిస్తోంది.




సకాలంలో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత అందులో తప్పులు గుర్తిస్తే దాన్ని సవరించిన రిటర్న్‌గా పరిగణిస్తారు. ఆదాయాన్ని పూర్తిగా చూపించకపోవడం, ఏదైనా ఆదాయాన్ని చేర్చడం మర్చిపోవడం, తప్పు మినహాయింపులు తీసుకోవడం, లెక్కల్లో పొరపాట్లు జరగడం లేదా తప్పుడు ఫారం ఎంపిక చేయడం వంటి లోపాలు దీనికి కారణాలు కావచ్చు. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం నిర్ణీత గడువులోపు ఈ రకమైన పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఈ గడువులోపు సవరించిన రిటర్న్ దాఖలు చేస్తే అదనపు జరిమానాలు ఉండవు. అలాగే రీఫండ్ సరిగ్గా ప్రాసెస్ కావడానికి ఇది సహాయపడుతుంది.

అయితే అసలు గడువు తేదీలోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయని వారు ఆలస్యమైన రిటర్న్ వేయాల్సి వస్తుంది. సాధారణంగా వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు జూలై 31 చివరి తేదీగా ఉంటుంది. ఆ తేదీ మిస్ అయితే తర్వాత రిటర్న్ వేయడం ఆలస్యమైన రిటర్న్‌గా పరిగణిస్తారు. దీనివల్ల ఆలస్య రుసుములు, వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. అంతేకాదు, వ్యాపార నష్టాలను వచ్చే సంవత్సరాలకు ముందుకు మోసుకెళ్లే అవకాశం వంటి కొన్ని పన్ను ప్రయోజనాలు కూడా కోల్పోతారు.


డిసెంబర్ 31, 2025 తేదీ ప్రత్యేకంగా కీలకమైనది. 2025%-%26 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి సవరించిన ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి ఇదే చివరి గడువు. ఈ తేదీ దాటితే సవరించిన రిటర్న్‌కు అవకాశం ఉండదు. జనవరి 1, 2026 తర్వాత అప్‌డేట్ చేసిన రిటర్న్ మాత్రమే దాఖలు చేయగలుగుతారు. అయితే అలా చేస్తే అదనపు పన్ను భారం పడే అవకాశం ఉంది. అందుకే పన్ను శాఖ ముందుగానే హెచ్చరిస్తూ, లోపాలున్న వారు డిసెంబర్ 31లోపు తప్పనిసరిగా సవరించిన రిటర్న్ దాఖలు చేయాలని సూచిస్తోంది.

సంక్షిప్తంగా చెప్పాలంటే, ఇప్పటికే సమయానికి రిటర్న్ వేసి పొరపాట్లు గుర్తిస్తే సవరించిన రిటర్న్ వేయడం ఉత్తమం. అసలు రిటర్న్ వేయకపోతే మాత్రం ఆలస్యమైన రిటర్న్ తప్ప మరో మార్గం ఉండదు. గడువు దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతి పన్ను చెల్లింపుదారుడు తమ రిటర్న్ వివరాలను ఒకసారి జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైతే డిసెంబర్ 31లోపు సరైన నిర్ణయం తీసుకోవడం అత్యంత అవసరం.

# హైదరాబాద్ కంపెనీలో సచిన్ భారీ పెట్టుబడి..

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : హైదరాబాద్ నగరానికి చెందిన సౌర విద్యుత్ సంస్థ సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ భారీగా పెట్టుబడి పెట్టారు. ట్రూజన్ సోలార్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థలో సచిన్ 2 శాతం వాటాను సొంతం చేసుకున్నారు. ఇందుకోసం ఆయన 1.8 లక్షల షేర్లను కొనుగోలు చేసి మొత్తం 3.6 కోట్ల రూపాయలను పెట్టుబడిగా వినియోగించారు. డిసెంబర్ 23న ఈ భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించారు. 2008లో చారుగుండ్ల భవానీ సురేష్ స్థాపించిన ఈ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్, యుటిలిటీ స్థాయి సౌర ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ వ్యవస్థలు, పీఎం కుసుమ్ పథకాల అమలులో ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తూ విస్తరిస్తోంది. త్వరలో తమిళనాడు,



ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ తన సేవలను విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. సచిన్ టెండూల్కర్ లాంటి వ్యక్తి తమ సంస్థలో పెట్టుబడి పెట్టడం గర్వకారణమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవానీ సురేష్ తెలిపారు. ఇది కేవలం పెట్టుబడే కాకుండా విలువలు, నమ్మకం, దీర్ఘకాల ప్రయాణానికి బలమైన పునాదిగా మారుతుందన్నారు. సచిన్ భాగస్వామ్యంతో సంస్థ విశ్వసనీయత పెరిగి దేశవ్యాప్తంగా విస్తరణకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఇక ఇప్పటికే ఈ సంస్థకు సూపర్ స్టార్ మహేశ్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. 2024లో ఆయనను బ్రాండ్ ప్రచారానికి ఎంపిక చేయగా, తాజాగా సచిన్ టెండూల్కర్ పెట్టుబడితో సంస్థకు మరింత ప్రాధాన్యత లభించింది. దేశంలో స్వచ్ఛమైన శక్తి వినియోగాన్ని విస్తరించడమే లక్ష్యంగా ట్రూజన్ సోలార్ ముందుకెళ్తోందని సంస్థ వర్గాలు వెల్లడించాయి.

# వెహికల్ ఇన్స్యూరెన్స్ తీసుకునే ముందు ఇవి తప్పక చూడాలి

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : నిత్య జీవితంలో బైక్, కారు ప్రయాణం అనివార్యంగా మారింది. తక్కువ ధరలకు వాహనాలు అందుబాటులోకి రావడంతో సామాన్య కుటుంబాలు కూడా సులభంగా కొనుగోలు చేస్తున్నాయి. అయితే వాహనం కొనుగోలు చేసినంత మాత్రాన సరిపోదు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహన బీమా తప్పనిసరి భద్రతా కవచంగా మారింది. సరైన బీమా ఎంపిక చేసుకుంటే ప్రమాదం, దొంగతనం లేదా నష్ట సమయంలో ఆర్థిక భారం తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు.




ప్రస్తుతం అనేక బీమా సంస్థలు వాహన బీమా పాలసీలను అందిస్తున్నాయి. అందులో ఏది మంచిదో ఎంపిక చేసుకునే ముందు ఆయా సంస్థల సేవలపై పూర్తి అవగాహన అవసరం. క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో, కస్టమర్ సపోర్ట్, క్లెయిమ్ ప్రక్రియ వేగం వంటి అంశాలను పరిశీలించాలి. త్వరగా క్లెయిమ్ పరిష్కారం చేసే సంస్థను ఎంచుకోవడం లాభదాయకమని నిపుణులు చెబుతున్నారు.

ఇన్సూర్డ్ డిక్లేర్డ్ వాల్యూ అంశాన్ని కూడా జాగ్రత్తగా నిర్ణయించుకోవాలి. ప్రీమియం తగ్గించుకోవాలనే ఉద్దేశంతో దీనిని తగ్గిస్తే, ప్రమాదం లేదా వాహనం దొంగతనానికి గురైనప్పుడు వచ్చే పరిహారం తక్కువగా ఉంటుంది. సరైన విలువను నిర్ణయించుకుంటే నష్టం జరిగిన సమయంలో సరిపడా పరిహారం లభిస్తుంది. ఒక సంవత్సరం పాటు క్లెయిమ్ చేయకుండా ఉంటే తదుపరి ఏడాది ప్రీమియంలో రాయితీలు కూడా అందుతాయి.

వాహనానికి యాంటీ థెఫ్ట్ పరికరాలు అమర్చుకుంటే బీమా ప్రీమియంపై అదనపు రాయితీలు లభిస్తాయి. జీపీఎస్ ట్రాకర్లు, గేర్ లాక్స్, ఇంజిన్ ఇమ్మొబిలైజర్లు వంటి భద్రతా పరికరాలు వాహన భద్రతను పెంచడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తాయి. ఇలాంటి ఏర్పాట్లు చేసిన వాహనాలకు బీమా సంస్థలు ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నాయి.

అత్యల్ప ధరలో లభిస్తుందనే కారణంతో పాలసీని ఎంచుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలసీలో ఏమేం కవరేజీలు ఉన్నాయో, మీ అవసరాలకు అవి సరిపోతాయో పూర్తిగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. సరైన బీమా ఎంపిక చేసుకుంటే వాహనంతో పాటు కుటుంబానికి కూడా భద్రత లభిస్తుందని వారు సూచిస్తున్నారు.

# ఈ సీజన్‌లో ఈ ఆయుర్వేద మూలికలను వాడండి.. రోగాల నుంచి సురక్షితంగా ఉండండి..!

డిసెంబర్ 25, 2025 , మనగళం : ఆరోగ్యం : చలి తీవ్రత కారణంగా అందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన చలి కారణంగా విపరీతమైన దగ్గు, జలుబుతోపాటు తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు అందరినీ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అయితే ఈ అనారోగ్య సమస్యలు తగ్గేందుకు సహజంగానే చాలా మంది ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడుతుంటారు. దీంతో సమస్య తాత్కాలికంగా తగ్గినా కూడా మళ్లీ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అయితే ఇప్పుడు చెప్పబోయే ఆయుర్వేద మూలికలను ఈ సీజన్‌లో వాడితే దాంతో మీ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక ఆ ఆయుర్వేద మూలికలు ఏమిటి అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



తిప్పతీగ..

మన చుట్టూ పరిసరాల్లో తిప్పతీగ పెరుగుతుంది. దీని కాండం కాస్త మందంగా ఉంటుంది. అయితే తిప్ప తీగ ఆకులను తెచ్చి రసం తీసి తాగవచ్చు. రోజుకు రెండు సార్లు అర టీస్పూన్ చొప్పున తిప్పతీగల ఆకుల రసం తాగుతుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఫలితంగా దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఈ సీజన్‌లో పసుపును కూడా రోజూ వాడాలి. పాలలో పసుపును కలుపుకుని రోజుకు రెండు సార్లు ఉదయం, సాయంత్రం తీసుకోవాలి. భోజనం అనంతరం ఇలా చేయాల్సి ఉంటుంది. పసుపులో సహజసిద్ధమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి ఎలాంటి ఇన్‌ఫెక్షన్లు, రోగాలనైనా తగ్గిస్తాయి. చలికాలంలో వచ్చే ఆర్థరైటిస్ నొప్పులను తగ్గించేందుకు కూడా పసుపు ఎంతగానో ఉపయోగపడుతుంది. కనుక ఈ సమస్యల నుంచి బయట పడాలంటే రోజూ పసుపు పాలను తాగాల్సి ఉంటుంది.

తులసి ఆకులు..

శ్వాసకోశ సమస్యలను, సీజనల్ వ్యాధులను తగ్గించడంలో తులసి ఆకులు కూడా అద్భుతంగా పనిచేస్తాయి. తులసి ఆకులను నాలుగు తీసుకుని ఉదయాన్నే పరగడుపునే అలాగే తినవచ్చు. లేదా తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిని కప్పు మోతాదులో ఉదయం, సాయంత్రం రెండు పూటలా తాగవచ్చు. ఇలా తులసిని తీసుకుంటే ఎన్నో రోగాల నుంచి విముక్తి లభిస్తుంది. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

అశ్వగంధ..

శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేసి రోగ నిరోధక శక్తిని పెంచడంలో అశ్వగంధ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. అశ్వగంధ చూర్ణం, ట్యాబ్లెట్లు కూడా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. వీటిని డాక్టర్ సలహా మేరకు వాడుకోవచ్చు. అశ్వగంధ చూర్ణాన్ని పావు టీస్పూన్ మోతాదులో ఉదయం, సాయంత్రం గోరు వెచ్చని పాలలో కలిపి తాగితే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుంది. అలాగే రోజూ ఉదయాన్నే పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను కాస్త దంచి నేరుగా అలాగే తినేయాలి. ఇవి ఘాటుగా ఉంటాయి కనుక వీటిని తినేటప్పుడు నాలుక మండకుండా ఉండేందుకు గాను కాస్త తేనెతో కలిపి వెల్లుల్లిని తినవచ్చు. ఇలా పలు రకాల మూలికలను తీసుకోవడం వల్ల చలికాలంలో వచ్చే అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## టమాటా, క్యారెట్లు, పాలకూరను ఉడకబెట్టి తినాలా.. పచ్చిగా తినాలా..?



డిసెంబర్ 25, 2025 , మనగళం :ఆరోగ్యం : క్యారెట్లు, పాలకూర, టమాటాలను పోషకాల పరంగా చూస్తే సూపర్ ఫుడ్‌గా చెబుతారు. ఎందుకంటే వీటిల్లో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తినాలని న్యూట్రిషనిస్టులు సైతం చెబుతుంటారు. అయితే కొందరు వీటిని పచ్చిగానే తింటుంటారు. ఉడకబెట్టి తింటే వాటిలో పోషకాలు ఉండవని భావిస్తారు. అందుకనే కొందరు వీటిని పచ్చిగా తింటారు. కూరగాయలను ఉడకబెట్టడం వల్ల వాటిల్లో ఉండే పోషకాలు నశిస్తాయని చాలా మంది విశ్వసిస్తుంటారు కూడా. అయితే ఇందులో కాస్త నిజం ఉన్నప్పటికీ అన్ని కూరగాయలు అలా కాదు. కొన్ని కూరగాయలను మాత్రమే పచ్చిగా తింటే మంచిది. కొన్నింటిని ఉడికిస్తేనే వాటిల్లో పోషక విలువలు పెరుగుతాయి.

గ్యాస్ ట్రబుల్ ఉంటే..?

అయితే పచ్చి కూరగాయలు లేదా ఆకుకూరలను కొందరు తినకూడదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. వీటిల్లో ఫైబర్, సహజసిద్ధమైన సమ్మేళనాల కారణంగా వీటిని తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు కూరగాయలను లేదా ఆకు కూరలను పచ్చిగా తింటే సమస్య మరింత పెరిగే ప్రమాదం ఉంటుందని అంటున్నారు.

క్యారెట్లు..

క్యారెట్లలో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అయితే క్యారెట్లను చాలా మంది పచ్చిగానే తింటుంటారు. క్యారెట్లను పచ్చిగా తినడం వల్ల వీటిల్లో ఉండే విటమిన్ సి ని పొందవచ్చు. కానీ క్యారెట్లను ఉడకబెట్టి తింటే వీటిల్లో ఉండే బీటా కెరోటిన్ శాతం పెరుగుతుంది. అంటే మనకు విటమిన్ ఎ అధికంగా లభిస్తుందన్నమాట. కనుక విటమిన్ ఎ ను కోరుకునే వారు క్యారెట్లను ఉడకబెట్టి తినడం మంచిది. విటమిన్ సి కావాలనుకునే వారు క్యారెట్లను నేరుగా అలాగే పచ్చిగానే తినవచ్చు.

## శీతాకాలం ఎండ ఎంత మేలో!

డిసెంబర్ 25, 2025 , మనగళం :ఆరోగ్యం :సూర్యకిరణాలు శరీరాన్ని స్పర్శించడం వల్ల దేహం విటమిన్–డిని తయారు చేసుకుంటుంది. విటమిన్– డి కోసం శరీరాన్ని ఎండకు ఉంచేందుకు శీతాకాలం అనువైనది. ఈ కాలంలో ఎండ వేడి తక్కువగా ఉంటుంది. చల్లదనం వల్ల శరీరం బిగుసుకుపోయి, చర్మం పగుళ్లతో ఉంటుంది. ఉదయాన్నే ఎండకు ఉండటం వల్ల కండరాల కదలిక తేలిక అవుతుంది. శరీరానికి కావాల్సినంత విటమిన్–డి తయారు కావాలంటే రోజులో కనీసం 15 నిమిషాల నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండాలి. చర్మం ఎర్రగా ఉండేవాళ్లు ఎండకు తక్కువ సమయం ఉండాలి. నల్లని చర్మం ఉండేవాళ్లు ఎక్కువ సమయం ఎండలో గడపాలి. విటమిన్–డి వల్ల ఎముకలు క్యాల్షియాన్ని ఎక్కువగా శోషించుకోగలుగుతాయి. కాబట్టి ఎముకలు బలంగా ఉంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య రాదు. ఎండలో ఉన్నప్పుడు మానసికోల్లాసం కలుగుతుంది. అలాగే రుతువులు మారినప్పుడు కలిగే మానసిక సమస్యలు తొందరగా తొలగిపోతాయి. గుండె పనితీరుని విటమిన్–డి మెరుగుపరుస్తుంది. హైపర్ టెన్షన్‌ని తగ్గిస్తుంది. సో, చలికాలంలో బారెడు పొద్దెక్కే వరకూ పడుకోకుండా.. ఉదయం ఎండలో ఎక్కువ సమయం గడిపే ప్రయత్నం చేయడం చాలా అవసరం అని గుర్తించండి.



## మన శరీరంలోని ఈ నాలుగు భాగాలకు తప్పకుండా నూనె రాయాలట తెలుసా..!

డిసెంబర్ 25, 2025 , మనగళం :ఆరోగ్యం :జుట్టు ఆరోగ్యం కోసం, సౌందర్యం కోసం, చర్మంపై తేమ కోసం చాలా మందికి నూనె రాసుకునే అలవాటు ఉంటుంది. కానీ కొంత మంది మాత్రం అస్సలు నూనె జోలికి వెళ్లరు. నూనె రాసుకుంటే జిడ్డుజిడ్డుగా ఉంటుందని దూరం పెడుతారు. నూనె పేరు ఎత్తితేనే ఛీ అంటారు. కానీ ఒంట్లోని ఓ నాలుగు భాగాలకు మాత్రం తరచూ నూనె రాసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ తలకు కచ్చితంగా నూనె రాయాలట. ఇలా నిత్యం తలకు నూనె రాయడం వల్ల మెదడు చల్లబడి మనసు ప్రశాంతంగా ఉంటుందట. కేశాలు కూడా ఆరోగ్యంగా తయారై అందంగా కనిపిస్తాయట. మీది పొడిచర్మం అయితే ఒంటికి, కాళ్లకు, చేతులకు, ముఖానికి కూడా నూనె రాసుకోవాలట. ఇలా చేయడంవల్ల శరీరం తేమగా, మృదువుగా మారుతుందట. శరీరానికి ఇలా నూనె రాసుకోవడంవల్ల ఆరోగ్యానికి మేలు చేసే హార్మోన్‌లు ఉత్పత్తి అవుతాయట. అదేవిధంగా పడుకునేటప్పుడు మోకాళ్లకు నూనె రాసుకోవాలట. ఇలా తరచూ మోకాళ్లకు నూనె రాయడంవల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందట. మోకాలిలోని నరాలు, కీళ్లు ఆరోగ్యంగా తయారవుతాయట.



అంతేగాక కాలి వేళ్లు, చేతి వేళ్లకు ఉండే గోర్లకు కూడా తరచూ నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల గోళ్లు తేమగా, ఆరోగ్యంగా ఉంటాయట. తరచూ నూనె రాయడంవల్ల గోళ్లు పెలుసుబారి విరిగిపోకుండా అందంగా కనిపిస్తాయట.

## చేమంతులతో చర్మానికి నిగారింపు.. గులాబీ నీళ్లతో పెదవులకు అందం..!

డిసెంబర్ 25, 2025 , మనగళం : ఆరోగ్యం :అందంగా కనపడాలనే ఆశ చాలామందికి ఉంటుంది. పురుషుల కంటే మగువల్లో అందంగా కనిపించాలనే తపన ఎక్కువ. కురుల నిగారింపు కోసం షాంపూలు, ఆయిల్‌లు.. చర్మ సౌందర్యానికి సబ్బులు, లోషన్‌లు, మాయిశ్చరైజర్‌లు.. పెదాలకు లిప్ కేర్‌లు.. కాళ్లు, చేతులకు మెహందీలు.. గోర్లకు నెయిల్ పాలిష్‌లు.. కనులకు, కనుబొమ్మలకు ఐ లైనర్‌లు.. ఇలా మహిళలు నిత్యం అందం కోసం ఆరాటపడుతుంటారు. వారి కోసం బ్యూటీ ఎక్స్‌పర్ట్స్ కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు. మరి ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం.. చర్మం చిట్లిపోయి బిరుసెక్కినట్టుగా, అసౌకర్యంగా అనిపిస్తే ఒంటికి పెరుగు రాసుకుని, అరగంట తర్వాత స్నానం చేయాలి. దాంతో చర్మం మెత్తబడి నాజూగ్గా మారుతుంది.



కొందరికి యుక్త వయసులో కూడా చర్మం మీద ముడతలు వచ్చి ఇబ్బంది పెడుతాయి. ఇలాంటి ముడుతలు పోవాలంటే కొన్ని రోజులపాటు ప్రతిరోజూ ఉదయాన్నే చేమంతి పూలతో సున్నితంగా మర్దన చేసుకోవాలి. ఫలితం కనిపిస్తుంది. కురులు సుతిమెత్తగా ఉండి మెరవాలంటే కోడిగుడ్డు సొన, అరటి పండు గుజ్జు బాగా కలిపి ఆ పేస్టును తలకు పట్టించాలి. పావుగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. జుట్టు బిరుసుగా ఉండి దువ్వుకోవడానికి వీలులేకుండా అయితే కొంచం నిమ్మరసం తలకు రాసుకోవాలి. ఆ తర్వాత దువ్వితే ఎటంటే అటు మెత్తగా వంగుతుంది. ఎరుపు రంగులో ఉన్న జుట్టు నల్లగా మారాలన్నా, తల వెంట్రుకలు రాలడం తగ్గాలన్నా ఒక వంతు యాపిల్ జ్యూస్, మూడు వంతుల నీళ్లు కలిపి తలకు రాసుకోవాలి. ఆ తర్వాత తల స్నానం చేయాలి. పెదవులు తరచూ ఎండిపోతున్నా, పగుళ్లు ఏర్పడుతున్నా పాలమీగడను, కుంకుమ పువ్వును బాగా కలిపి రాత్రిపూట పడుకునేటప్పుడు పెదవులకు రాసుకోవాలి. ఈ విధంగా వారం, పదిరోజులు చేస్తే మీ పెదవులు గులాబీ రంగులోకి మారి అందంగా ఉంటాయి. తేనెను, నిమ్మరసాన్ని గ్లిసరిన్‌లో కలిపి రాత్రిపూట పడుకోబోయే ముందు పెదాలకి రాసుకుని మర్దన చేస్తే పెదాల నల్లదనం పోతుంది. గులాబీ రంగులోకి మారి అందంగా కనిపిస్తాయి. పెదవులపైన మచ్చలు పోవాలంటే గ్లిసరిన్‌లో కొంచెం రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని పెదాలకు మర్దన చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

శుక్రవారం
26 - 12 - 2025
మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# సినిమాలు, ఫ్యాషన్‌తో యువతకు ప్రేరణ



ముంబయి, డిసెంబర్ 25, 2025 ,మనగళం : . : బాలీవుడ్‌లో యువ నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అనన్య పాండే ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. స్టార్ హీరో కుమార్తెగా సినీ రంగంలోకి అడుగుపెట్టినప్పటికీ, తన ప్రతిభతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతోంది. 2019లో విడుదలైన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్%–%2' చిత్రంతో వెండితెరకు పరిచయమైన అనన్య, తొలి సినిమాతోనే యువతలో మంచి క్రేజ్ సంపాదించింది. ఆ తర్వాత 'పతి పత్నీ ఔర్ వో', 'ఖాలీ పీలీ', 'గెహ్రాయాన్', 'డ్రీమ్ గర్ల్%–%2' వంటి విభిన్న చిత్రాల్లో నటిస్తూ తన నటనకు పదును పెట్టుకుంది. పాత్రల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ, కథకు ప్రాధాన్యం ఉన్న సినిమాల వైపు అడుగులు వేస్తోంది. సినిమాలతో పాటు ఫ్యాషన్ ప్రపంచంలోనూ అనన్య పాండే ప్రత్యేక గుర్తింపు సాధించింది. అంతర్జాతీయ బ్రాండ్లకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ, ఫ్యాషన్ షోలు, మ్యాగజైన్ కవర్ పేజీలలో తరచూ కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఆమెకు ఉన్న భారీ ఫాలోయింగ్ ఆమె పాపులారిటీకి నిదర్శనం. ఇక రాబోయే రోజుల్లో మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తానని అనన్య పాండే చెబుతోంది. నటిగా తనను తాను నిరూపించుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ఈ యువతార, బాలీవుడ్‌లో దీర్ఘకాలం నిలదొక్కుకునే దిశగా అడుగులు వేస్తుండటం గమనార్హం.

# డార్లింగ్ ఫ్యాన్స్‌కు క్రిస్మస్ ట్రీట్..





హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 ,మనగళం : యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'ది రాజా సాబ్'పై అంచనాలు రోజురోజుకీ మరింత పెరుగుతున్నాయి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్టైనర్ నుంచి క్రిస్మస్ సందర్భంగా అభిమానులకు ప్రత్యేక కానుక అందింది. చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ పండుగను పురస్కరించుకుని సినిమా నుంచి ఓ మ్యూజికల్ సర్ప్రైజ్‌ను విడుదల చేసి డార్లింగ్ ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది.

'రాజే యువరాజే%ా%' అంటూ సాగే ఈ పాట ప్రోమో విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా ప్రభాస్ వింటేజ్ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. స్టైలిష్ అటిట్యూడ్, క్లాసిక్ స్వాగ్‌తో కనిపించిన ప్రభాస్ లుక్‌పై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలా కాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి లైట్‌హార్టెడ్, చార్మింగ్ అవతారంలో చూడటం ఫ్యాన్స్‌కు నిజమైన క్రిస్మస్ ట్రీట్‌గా మారింది. ఈ పాటకు సంగీత దర్శకుడు థమన్ అందించిన బాణీలు మరో హైలైట్‌గా నిలుస్తున్నాయి. ప్రోమోలో వినిపించిన సంగీతం మ్యాజికల్‌గా ఉందని, సినిమా మ్యూజిక్ ఆల్బమ్‌పై భారీ అంచనాలు పెంచిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. హారర్ కామెడీ జానర్‌కు తగ్గట్టుగా, ఫన్‌తో పాటు మాస్ ఫీల్ కలగలిపిన ట్యూన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

ఈ చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. గ్లామర్‌తో పాటు కథకు అవసరమైన కీలక పాత్రల్లో వీరు కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్‌లు సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పుడు ఈ మ్యూజికల్ సర్ప్రైజ్ ఆ క్రేజ్‌ను మరింత పెంచింది.

'ది రాజా సాబ్' చిత్రాన్ని జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. సంక్రాంతి సీజన్‌లో థియేటర్లలో నవ్వులు, హారర్, ఎంటర్టైన్మెంట్‌ను ఒకేసారి అందించబోతోందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభాస్ కొత్త అవతారం, మారుతి టేకింగ్, థమన్ సంగీతం కలిసిన ఈ సినిమా డార్లింగ్ ఫ్యాన్స్‌తో పాటు సాధారణ ప్రేక్షకులను కూడా ఎంతవరకు అలరిస్తుందో చూడాలి.

# జైలర్ 2లో షారుఖ్ ఖాన్..?




హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 ,మనగళం : సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న జైలర్ 2పై ఇప్పుడు సంచలన చర్చ మొదలైంది. ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడనే వార్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయం అధికారికంగా ప్రకటించకపోయినా, సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలే ఈ రూమర్స్‌కు బలం చేకూర్చుతున్నాయి. ఇటీవల ఓ బెంగాలీ ఇంటర్వ్యూలో పాల్గొన్న మిథున్ చక్రవర్తి తన రాబోయే చిత్రాల గురించి మాట్లాడారు. ఆ సందర్భంలో జైలర్ 2లో నటిస్తున్న ప్రముఖుల పేర్లు చెబుతూ మోహన్ లాల్, రమ్యకృష్ణ, శివరాజ్ కుమార్‌తో పాటు షారుఖ్ ఖాన్ పేరును కూడా ప్రస్తావించారు. దీంతో జైలర్ 2లో షారుఖ్ ఖాన్ ఉన్నాడన్న విషయం దాదాపుగా ఖరారైనట్టే అని అభిమానులు భావిస్తున్నారు. మిథున్ అనుకోకుండా ఈ సీక్రెట్ బయట పెట్టారా, లేక కావాలనే హింట్ ఇచ్చారా అన్న చర్చ కూడా జోరుగా నడుస్తోంది. రజనీకాంత్, షారుఖ్ ఖాన్ ఇద్దరూ గతంలో రా వన్ చిత్రంలో ఒక చిన్న సన్నివేశంలో మాత్రమే కలిసి కనిపించారు. ఇప్పుడు జైలర్ 2లో ఒక స్పెషల్ రోల్ అయినా సరే ఇద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేస్తే, అది దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ తెచ్చిపెడుతుందనే అంచనాలు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇప్పటికే జైలర్ మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించడంతో, సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. మరోవైపు మిథున్ చక్రవర్తి కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. గతంలో రజనీకాంత్, మిథున్ కలిసి పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత వీరిద్దరూ మళ్లీ కలిసి నటించడం కూడా జైలర్ 2కి ప్రత్యేక ఆకర్షణగా మారుతోంది. ఇప్పటికే మోహన్ లాల్, శివరాజ్ కుమార్ వంటి స్టార్లు భాగస్వాములవుతుండటంతో, జైలర్ 2 ఒక మల్టీ స్టారర్ వండర్‌గా మారబోతోందన్న టాక్ వినిపిస్తోంది. అయితే షారుఖ్ ఖాన్ పాత్రపై ఇప్పటివరకు మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. అయినప్పటికీ మిథున్ మాటలతో లీకైన ఈ సమాచారం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. త్వరలోనే ఈ విషయంలో స్పష్టత వచ్చే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ నిజంగా షారుఖ్ ఖాన్ జైలర్ 2లో కనిపిస్తే, అది భారతీయ సినీ చరిత్రలోనే మరో భారీ కాంబినేషన్‌గా నిలిచే అవకాశం ఉంది.

# ఓటీటీలో సంచలనం సృష్టించిన 'ఆంధ్ర కింగ్ తాలూకా'

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 ,మనగళం : సినిమా థియేటర్లలో ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయినా, ఓటీటీ వేదికపై మాత్రం ఊహించని విజయాన్ని అందుకున్న చిత్రంగా 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రామ్ పోతినేని కథానాయకుడిగా తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన వసూళ్లు సాధించలేకపోయింది. ప్రేక్షకుల రాక తక్కువగా ఉండటంతో నెల తిరగకుండానే ఈ సినిమా డిజిటల్ బాట పట్టింది. డిసెంబర్ 25 నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ ప్రారంభమైన 'ఆంధ్ర కింగ్ తాలూకా'కి అక్కడి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి వచ్చిన ఈ సినిమా, ఒక వీరాభిమాని జీవితాన్ని ఆధారంగా తీసుకుని సాగిన కథతో డిజిటల్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. థియేటర్లలో మిస్ అయినా, ఇంట్లో కూర్చుని చూసిన తర్వాత సినిమాపై అభిప్రాయం మారిందని, 2025లో వచ్చిన అండర్‌రేటెడ్ సినిమాల్లో ఇది ఒకటిగా నిలుస్తుందని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మహేష్ బాబు పి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రామ్ పోతినేని సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించారు. కన్నడ సినీ రంగానికి చెందిన ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించి సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం, అభిమానుల మనస్తత్వం, సినిమా పిచ్చి, ఆ భావోద్వేగాల చుట్టూ తిరిగే కథనంతో ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఇదే సమయంలో మరో భారీ చిత్రం కూడా ఓటీటీకి చేరింది. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన బాహుబలి మొదటి భాగం, రెండో భాగాన్ని కలిపి రూపొందించిన ప్రత్యేక వెర్షన్ 'బాహుబలి ది ఎపిక్' థియేటర్లలో విడుదలై సుమారు రూ.53 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. 8 వారాల విరామం తర్వాత ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు వచ్చింది. అయితే ఇది కేవలం హిందీ వెర్షన్‌లో మాత్రమే అందుబాటులో ఉండటంతో తెలుగు ప్రేక్షకులు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల్లో కూడా విడుదల చేయాలని అభిమానులు కోరుతున్నారు.

మొత్తంగా చూస్తే, థియేటర్లలో నిరాశపరిచిన 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఓటీటీ వేదికపై మాత్రం డిజిటల్ రివేంజ్ తీసుకుంటూ ముందుకు సాగుతోంది. థియేటర్ ఫలితం సినిమా విలువను పూర్తిగా నిర్ణయించదన్న మాటకు మరో ఉదాహరణగా ఈ చిత్రం నిలుస్తోంది.



## వైభవ్ ప్రతిభకు శశి థరూర్ జేజేలు..



హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : భారత క్రికెట్‌లో కొత్త సంచలనం సృష్టిస్తున్న 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి రికార్డుల మోత మోగించిన ఈ కుర్రాడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపీ, క్రికెట్ అభిమానిగా పేరొందిన శశి థరూర్ కూడా వైభవ్ ఆటతీరుకు ఫిదా అయ్యారు. వైభవ్ చూపిన ప్రతిభను గతంతో పోలుస్తూ శశి థరూర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 14 ఏళ్ల వయసులో ఇంత అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించిన మరో ఆటగాడు సచిన్ టెండూల్కర్ మాత్రమేనని గుర్తు చేసిన ఆయన, ఆ తర్వాత సచిన్ భారత క్రికెట్‌ను ఏ స్థాయికి తీసుకెళ్లాడో దేశమంతా చూశిందని వ్యాఖ్యానించారు. అలాంటి ప్రతిభ మళ్లీ ఇప్పుడు వైభవ్ రూపంలో కనిపిస్తోందని, ఇలాంటి ఆటగాడిని ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలంటూ ప్రశ్నించారు. అవకాశం దొరికిన వెంటనే వైభవ్‌ను భారత జట్టులోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే శశి థరూర్ ఆకాంక్ష ఉన్నప్పటికీ, ప్రస్తుతం వైభవ్‌కు టీమిండియాలో చోటు దక్కడం సాంకేతికంగా సాధ్యం కాదని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ ఆడాలంటే కనీసం 15 ఏళ్లు నిండివుండాలన్న నిబంధనను ఐసీసీ 2020లో అమల్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం వైభవ్ వయసు 14 ఏళ్లు మాత్రమే. ఆయన 2026 మార్చి 27 నాటికి 15 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఆ తర్వాతే అతడిని సీనియర్ భారత జట్టుకు ఎంపిక చేసే అవకాశం ఉంటుంది. వయసు చిన్నదైనా, అనుభవజ్ఞుల స్థాయిలో ధైర్యంగా బ్యాటింగ్ చేస్తూ భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్ భవిష్యత్తుకు గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. 15 ఏళ్లు నిండిన తర్వాత ఈ కుర్రాడి ఆట అంతర్జాతీయ వేదికపై ఎలా ఉంటుందన్న ఉత్కంఠ ఇప్పుడు అభిమానుల్లో రోజురోజుకు పెరుగుతోంది.

## ‘గంభీర్ ఇది చూస్తున్నావా?’..

జైపూర్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : విజయ్ హజారే ట్రోఫీ 2025–26లో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తన బ్యాట్‌తో మరోసారి సంచలనం సృష్టించాడు. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో సిక్కింకు ఎదురుగా ముంబై తరపున బరిలోకి దిగిన రోహిత్, విధ్వంసకర సెంచరీతో విమర్శకుల నోళ్లకు తాళం వేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో పాటు స్టేడియంలో జరిగిన పరిణామాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

సిక్కిం నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రోహిత్ శర్మ కేవలం 94 బంతుల్లోనే 155 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో 18 ఫోర్లు, 9 భారీ సిక్సర్లు ఉండటం విశేషం. రోహిత్ ఆట ధాటికి ముంబై జట్టు 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఒక వైపు క్లాస్ బ్యాటింగ్, మరో వైపు మాస్ షాట్లతో స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది.

ఈ మ్యాచ్ జరుగుతున్న సమయంలో గ్యాలరీలో బీసీసీఐ సెలెక్టర్ ఆర్పీ సింగ్ కనిపించడంతో అభిమానులు ఒక్కసారిగా ఉత్సాహానికి లోనయ్యారు. వెంటనే భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఉద్దేశించి “గంభీర్ ఇది చూస్తున్నావా?” అంటూ నినాదాలు చేశారు. ఇటీవల జట్టులో స్టార్ సంస్కృతిని తగ్గించాలన్న ఆలోచనలతో పాటు రోహిత్ భవిష్యత్తుపై చర్చలు నడుస్తున్న నేపథ్యంలో ఈ నినాదాలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఒక దేశవాళీ మ్యాచ్‌కే సుమారు 20000 మందికిపైగా ప్రేక్షకులు స్టేడియానికి రావడం విశేషంగా నిలిచింది. చాలామంది కేవలం రోహిత్ బ్యాటింగ్‌ను ప్రత్యక్షంగా చూడటానికే పనులు, చదువులు పక్కనపెట్టి వచ్చారని తెలుస్తోంది. స్టేడియం మొత్తం “ముంబై చా రాజా రోహిత్ శర్మ” నినాదాలతో మారుమోగింది.


సమాధానంగా అభిమానులు భావిస్తున్నారు. గంభీర్ వ్యూహాలు ఎలా ఉన్నా, హిట్‌మ్యాన్ ఫామ్‌లో ఉంటే అతడిని ఆపడం ఎవరి వల్లా కాదని ఈ మ్యాచ్ మరోసారి నిరూపించింది.ు


## ‘బజ్‌బాల్’కు మంగళం.. ఇంగ్లండ్ హెడ్‌కోచ్‌గా రవిశాస్త్రి..?

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : ఒకప్పుడు దూకుడైన ‘బజ్‌బాల్’ ఆటతో ప్రత్యర్థులను భయపెట్టిన ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఆస్ట్రేలియా పర్యటనలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో వరుస పరాజయాలతో ఇంగ్లండ్ ఆశలు పూర్తిగా చల్లారిపోయాయి. హ్యాట్రిక్ ఓటములతో సిరీస్‌ను ముందే కోల్పోయిన ఇంగ్లండ్‌పై ఇప్పుడు దేశవ్యాప్తంగా విమర్శల వర్షం కురుస్తోంది. స్టార్ ఆటగాళ్లతో నిండిన బ్యాటింగ్ విభాగం కీలక వేళల్లో పూర్తిగా విఫలమవడంతో, హెడ్‌కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ భవితవ్యంపై పెద్ద చర్చ మొదలైంది.

అండర్సన్%–%టెండూల్కర్ ట్రోఫీని సమం చేసిన ఉత్సాహంతో ఆస్ట్రేలియాకు వెళ్లిన ఇంగ్లండ్ అక్కడి కఠిన పరిస్థితులకు తట్టుకోలేకపోయింది. దూకుడే మంత్రంగా సాగిన బజ్‌బాల్ విధానం ఐదు రోజుల టెస్ట్ క్రికెట్‌లో పనిచేయలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయ టెస్ట్ ఆటను వదిలి పూర్తిగా దూకుడుపై ఆధారపడటమే ఈ పరాజయాలకు కారణమని పలువురు మాజీ క్రికెటర్లు స్పష్టం చేస్తున్నారు. దీంతో బజ్‌బాల్ యుగానికి మంగళం పలికే సమయం వచ్చిందన్న మాటలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ కొత్త హెడ్‌కోచ్ కోసం ఆలోచనలు ప్రారంభించిందన్న ప్రచారం ఊపందుకుంది. ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ అయితే, ఈ బాధ్యతకు భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి కంటే సరైన వ్యక్తి లేడని వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఆస్ట్రేలియాను వారి గడ్డపై ఓడించిన అనుభవం శాస్త్రికే ఉందని, కఠిన పరిస్థితుల్లో జట్టును ఎలా నడిపించాలో ఆయనకు బాగా తెలుసని పనేసర్ పేర్కొన్నాడు.





రవిశాస్త్రి నాయకత్వంలో భారత జట్టు విదేశాల్లో చారిత్రాత్మక విజయాలు సాధించిందని, ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపడంలో ఆయన ప్రత్యేకత కలవాడని ఇంగ్లండ్ క్రికెట్ వర్గాల్లో కూడా చర్చ జరుగుతోంది. సంప్రదాయ టెస్ట్ ఆటకు ప్రాధాన్యం ఇస్తూ, అవసరమైన చోట దూకుడును సమతుల్యం చేయగల కోచ్ అవసరం ఇంగ్లండ్‌కు ఉందని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మెక్‌కల్లమ్‌కు ఉద్వాసన తప్పదన్న సంకేతాలు కనిపిస్తుండగా, రవిశాస్త్రి పేరు బలంగా వినిపించడం క్రికెట్ ప్రపంచంలో ఆసక్తికరంగా మారింది

## కోహ్లీ ఆట కోసం చెట్లు, కంటైనర్లెక్కిన అభిమానులు

బెంగళూరు , డిసెంబర్ 25, 2025 , మనగళం : స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్షంగా చూడాలనే తపనతో అభిమానులు ప్రమాదకర రీతిలో చెట్లు, కంటైనర్లపైకి ఎక్కిన సంఘటన విజయ్ హజారే ట్రోఫీలో చోటుచేసుకుంది. బెంగళూరు వేదికగా జరిగిన ఢిల్లీ%–%ఆంధ్ర మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతంగా రాణిస్తూ 131 పరుగులు చేయడంతో మైదానం వెలుపల ఉన్న అభిమానులు ఉత్సాహంతో ఉప్పొంగిపోయారు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు నాలుగు వికెట్ల తేడాతో ఆంధ్రపై విజయం సాధించింది.

భద్రతా కారణాల దృష్ట్యా ఎం. చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో, మ్యాచ్‌లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానానికి మార్చారు. అయితే అక్కడ గ్రౌండ్ 1 గేట్లను తెరవకుండా మ్యాచ్ నిర్వహించడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ప్రత్యక్ష ప్రసారం కూడా లేకపోవడంతో, కోహ్లీ ఆటను చూడాలనే ఆరాటంతో పలువురు అభిమానులు మైదానం చుట్టుపక్కల ఉన్న చెట్లపైకి ఎక్కి మ్యాచ్‌ను వీక్షించారు.

కొంతమంది అభిమానులు అక్కడ నిలిపి ఉంచిన కంటైనర్లపైకి ఎక్కి కోహ్లీ బ్యాటింగ్‌ను తిలకించారు. ఒక అభిమాని అయితే చెట్టు పై నుంచి మ్యాచ్‌ను వీడియోగా చిత్రీకరించడం కనిపించింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు తమ అభిమాన ఆటగాడి ఆటను కనీసం ఒక్కసారి అయినా



చూడాలనే ఉత్సాహంతో ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా ఇలా ప్రవర్తించారు. ఈ ఘటన మరోసారి విరాట్ కోహ్లీకి ఉన్న అపారమైన అభిమానాన్ని స్పష్టంగా చూపించింది.

## చెలరేగిన రింకూ సింగ్.. యూపీకి ఘన విజయం

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు ఎంపికైన యువ హిట్టర్ రింకూ సింగ్ విజయ్ హజారే ట్రోఫీ 2025 - 26 సీజన్‌ను అద్భుతంగా ఆరంభించాడు. ఉత్తరప్రదేశ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న రింకూ సింగ్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో చెలరేగి ఆడి జట్టుకు ఘన విజయాన్ని అందించాడు. రాజ్‌కోట్ వేదికగా ఎలైట్ గ్రూప్ బిలో జరిగిన ఈ పోరులో ఉత్తరప్రదేశ్ 84 పరుగుల తేడాతో హైదరాబాద్‌ను ఓడించింది.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఉత్తరప్రదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 324 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ధ్రువ్ జురేల్ 61 బంతుల్లో 80 పరుగులు, ఆర్యన్ జుయల్ 96 బంతుల్లో 80 పరుగులు, అభిషేక్ గోస్వామి 81 బంతుల్లో 81 పరుగులు చేసి అర్ధశతకాలతో జట్టును ముందుకు నడిపించారు. కెప్టెన్ రింకూ సింగ్ 48 బంతుల్లో 67 పరుగులు చేసి తన దూకుడైన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు.

హైదరాబాద్ బౌలర్లలో అర్ఫాజ్ అహ్మద్ 2 వికెట్లు సాధించగా, రక్షణ్ రెడ్డి, తనయ్ త్యాగరాజన్, నితిన్ సాయి యాదవ్ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం 325 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 43 ఓవర్లలో 240 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ 53 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రాహుల్ బుద్ధి 47, వరుణ్ గౌడ్ 45 పరుగులతో ఫర్వాలేదనిపించారు.



ఉత్తరప్రదేశ్ బౌలర్లలో జీషాన్ అన్సారీ 4 వికెట్లు పడగొట్టి హైదరాబాద్ పతనంలో కీలక పాత్ర పోషించాడు. అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇదే గ్రూప్‌లో జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో జమ్మూకశ్మీర్ 10 వికెట్ల తేడాతో చండీగఢ్‌పై గెలవగా, బరోడా 5 వికెట్ల తేడాతో అస్సాంను ఓడించింది. బెంగాల్ కూడా ఉత్కంఠభరితంగా 3 వికెట్లతో విజయం సాధించింది.

## గిల్ పతనానికి రోహితే కారణమా? అశ్విన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ , డిసెంబర్ 25, 2025 , మనగళం : టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో యువ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు చోటు దక్కకపోవడంపై ఇప్పటికే పెద్ద చర్చ నడుస్తుండగా, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. గిల్ జట్టు నుంచి తప్పుకోవడానికి అతడి ఫామ్ కంటే, టీమిండియాలో రోహిత్ శర్మ ప్రవేశపెట్టిన దూకుడైన ఆటతీరే ప్రధాన కారణమని అశ్విన్ స్పష్టం చేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

గత టీ20 ప్రపంచకప్ నుంచి రోహిత్ శర్మ పవర్‌ప్లేలోనే ప్రత్యర్థిపై దాడి చేయాలనే వ్యూహాన్ని అమలు చేశాడని అశ్విన్ గుర్తు చేశాడు. తొలి 6 ఓవర్లలోనే మ్యాచ్‌పై పట్టు సాధించాలనే ఆలోచనతో టీమిండియా ముందుకెళ్తోందని, ప్రస్తుతం జట్టు మేనేజ్‌మెంట్ కూడా అదే దూకుడైన ఆటతీరును కొనసాగిస్తోందని చెప్పాడు. ఈ విధానానికి అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ లాంటి ఆటగాళ్లు సరిగ్గా సరిపోతున్నారని, అయితే గిల్ ఆ స్థాయి వేగాన్ని నిలబెట్టుకోలేక పోయాడని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

గిల్‌కు సెలక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్ నుంచి పూర్తి మద్దతు లభించినప్పటికీ, కీలక సందర్భాల్లో అతడు ఆశించిన స్థాయిలో వేగంగా ఆడలేకపోయాడని అశ్విన్ విశ్లేషించాడు. గణాంకాల పరంగా చూస్తే గిల్, సంజూ శాంసన్ మధ్య పెద్ద తేడా కనిపించకపోయినా, భారీ ఇన్నింగ్స్‌ల విషయానికి వస్తే సంజూ పైచేయి సాధించాడని చెప్పాడు. గిల్ 36 మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, మూడు అర్ధసెంచరీలు మాత్రమే చేయగా, సంజూ మాత్రం తక్కువ మ్యాచ్‌ల్లోనే మూడు సెంచరీలు బాదడం గమనార్హమని వివరించాడు.

ఇక దక్షిణాఫ్రికా సిరీస్‌లో గిల్ గాయపడటం, ఆఖరి మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన సంజూ శాంసన్ ప్రభావవంతమైన ఇన్నింగ్స్ ఆడటం కూడా గిల్ భవిష్యత్తుపై ప్రభావం చూపిందని అశ్విన్ పేర్కొన్నాడు. ఓపెనింగ్ స్థానానికి గిల్ ఆటతీరు ప్రస్తుత జట్టు కాంబినేషన్‌కు పూర్తిగా సరిపోవడం లేదన్న అభిప్రాయం సెలక్టర్లలో బలంగా ఉందని, అందువల్ల గిల్‌ను పక్కన పెట్టడం తనకు ఆశ్చర్యం కలిగించలేదని అశ్విన్ కుండబద్దలు కొట్టాడు.

అదే సమయంలో గిల్‌కు బ్యాకప్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేయడం సరైన నిర్ణయమని అశ్విన్ సమర్థించాడు. కిషన్ కూడా పవర్‌ప్లేలో దూకుడుగా ఆడగల ఆటగాడని, జట్టు వ్యూహాలకు అతడు మరింత అనువుగా ఉంటాడని అభిప్రాయపడ్డాడు. మొత్తానికి రోహిత్ శర్మ తీసుకొచ్చిన దూకుడైన ఆటతీరు టీమిండియాకు కొత్త దిశ చూపినప్పటికీ, అదే శైలికి సరిపోలేక గిల్ జట్టులో స్థానం కోల్పోయాడన్న అశ్విన్ వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద దుమారం రేపుతున్నాయి.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.